# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 202 బుధవారం 01 - 04 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు

మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు

మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో

అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు

క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం

సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: **98497 07349**


# అనంతపురం జిల్లా లో 'క్రైమ్ కౌంటర్' పత్రికకు

## పెరుగుతున్న ఆదరణ!!

### పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ అనంతపురం జిల్లా




పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ పత్రికకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజా సమస్యలపై స్పష్టమైన కథనాలతో ముందుండటంతో పత్రికను చదవడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేయడంలో క్రైమ్ కౌంటర్ పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.ప్రజల పక్షాన నిలబడి, నిష్పాక్షిక జర్నలిజానికి నిదర్శనంగా నిలుస్తున్నక్రైమ్ కౌంటర్ పత్రిక ఎడిటర్ వరప్రసాద్ను ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కొనసాగుతున్న ఈ పత్రిక మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## అస్సాంలో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో

**గువాహటి, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ మేనిఫెస్టోను బీజేపీ మంగళవారంనాడు విడుదల చేసింది. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే మూడు నెలల్లోపు ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని భరోసా ఇచ్చింది. 'లవ్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్'కు చరమగీతం పాడేందుకు సమర్థవంతమైన చట్టాన్ని తీసుకువస్తాయని పేర్కొంది. 31 వాగ్దానాలతో కూడిన బీజేపీ 'సంకల్ప్ పత్ర'ను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు.

ఉమ్మడి పౌర స్మృతి(యూసీసీ) అమలు చేయడం ద్వారా అస్సాం నాగరికత, వారసత్వం, ప్రజల హక్కులను పరిరక్షిస్తామని, ఆరో షెడ్యూల్, ఎస్టీ ప్రాంతాలు మినహా అంతటా యూసీసీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో బీజేపీ వాగ్దానం చేసింది. ల్యాండ్, హెరిటేజ్, స్థానికుల హక్కులను కాపాడేందుకు ఇమిగ్రెంట్స్ యాక్ట్-1950ను అమలు చేస్తామని, అక్రమ వలసదారులు ఆక్రమించుకున్న భూములను కనిపెట్టి, వెనక్కి తీసుకుంటామని పేర్కొంది. నిజమైన అస్సాం పౌరులకు భూమి హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చింది.

ఇండియాన్ ఈస్ట్రన్ గేట్‌వేగా అస్సాంను తీర్చిదిద్దేందుకు రూ.5 లక్షల కోట్లు వెచ్చిస్తామని, వరదల నుంచి అస్సాంకు విముక్తి కల్పించేందుకు 'వరద నిరోధక మిషన్' ప్రారంభించి రూ18,000 కోట్లు వెచ్చిస్తామని పేర్కొంది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ఒక యూనివర్శిటీ, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామని, మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తామని, లఖ్‌పతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు ప్రోత్సాహకాలు ఇస్తామని, టీ

2లో

## చల్లపల్లి పేలుడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత



**కృష్ణా జిల్లా: మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన వాహనంలో పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. సీజ్ చేసిన టపాసులను తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఎస్సై సహా నలుగురు పోలీసు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరాలు వెల్లడించారు. గతంలో స్వాధీనం చేసుకున్న టపాసులను స్టేషన్‌కు దూరంగా ఉన్న ఒక షెడ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు వాటిని నిర్వీర్యం చేయడానికి తీసుకెళ్తుండగా ఈ పేలుడు జరిగినట్లు చెప్పారు.ప్రమాదంలో మొత్తం ఐదుగురు పోలీసు సిబ్బంది గాయపడగా, వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. గాయపడిన

3లో

## జగన్ అవినీతి క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరు: మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ క్రిమినల్, దోపిడీ విధ్వంసాల క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరని వ్యాఖ్యానించారు. తన ఐదేళ్ల పాలనలో చేసింది చెప్పుకునేందుకు ఏమీ లేక చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధిని క్రెడిట్ చోరీ చేసేందుకు జగన్ యత్నిస్తున్నారని విమర్శించారు. జగన్ అబద్ధాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు ఆయన సైకో బ్యాచ్ పరితపిస్తోందని మంత్రి అన్నారు. జగన్ అవినీతి క్రెడిట్‌ను ఎవరూ

2లో



## లోక్‌సభలో అమరావతి

### చట్టబద్ధత బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్రం

**అమరావతి, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు రేపు(బుధవారం) లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉంది. లేదంటే ఎల్లుండి(ఏప్రిల్ 2) పార్లమెంట్ ఉభయసభల్లోనూ ఆమోదం పొందవచ్చని తెలుస్తోంది. కొద్దిసేపటి క్రితమే కేంద్ర హోంశాఖ అధికారులు ఈ బిల్లును లోక్‌సభ బిజినెస్ జాబితాలో చేర్చారు. ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు పేరుతో కేంద్రం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది.ఏపీ పునర్విభజన చట్టం

2లో


## పోలీస్ వాహనంలో పేలుడు..

## నలుగురికి గాయాలు




**కృష్ణా జిల్లా, మార్చి 31:** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన వాహనంలో పేలుడు సంభవించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసు వాహనంలో టపాసులు ఒక్కసారిగా పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురు పోలీసు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని

2లో



## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది: మోదీ

**వావ్ థరాద్, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్ధవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా-అసర్వా-ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను

2లో

## జగన్ అవినీతి క్రెడిట్‌ను ఎవరూ చోరీ చేయలేరు: మంత్రి కొల్లు రవీంద్ర

చోరీ చేయలేరంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. కడప స్టీల్ ప్లాంట్ పూర్తి చేయలేని క్రెడిట్ జగన్‌దేనని అన్నారు. రాష్ట్రానికి విధ్వంసకారుడు, దోపిడీదారుడనే క్రెడిట్ జగన్‌కు మాత్రమే సొంతమన్నారు. సొంత బాబాయ్‌ను హత్యచేసి పిన్నమ్మ తాళిబొట్టు తెంచిన కేసులో జగన్ ఆడిన డ్రామాల క్రెడిట్ కూడా ఎవరూ చోరీ చేయలేరని చెప్పారు. కన్నతల్లి, సొంత చెల్లిని రోడ్డున పడేసిన క్రెడిట్ ఎవ్వరూ కోరుకోరు కూడా అని వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్, సాండ్, మైన్, వైన్, గంజాయ్ వంటి క్రెడిట్‌లతో యువత సహా ఎందరో జీవితాలను జగన్ నాశనం చేశారని మండిపడ్డారు.

దుర్మార్గమైన ఆలోచనలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. 151స్థానాలు వచ్చిన పార్టీని 11కు దిగజార్చిన క్రెడిట్ ఒక్క జగన్‌ది మాత్రమేనంటూ మంత్రి విమర్శించారు. అమరావతి తీర్మానంపై సమాధానం చెప్పలేక, కుటిల రాజకీయాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలకు ఇక పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. వైసీపీ భవిష్యత్తు ఇక అంధకారమే అని అన్నారు. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ పన్నే కుట్రలు ఇక పారవన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో చంద్రబాబు చరిత్రకారుడిగా గుర్తుండిపోతే.. జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

## అస్సాంలో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో

తోటల కార్మికుల వేతనాలను రాబోయే ఐదేళ్లలో రోజుకు రూ.500 చొప్పున పెంచుతామని, ఇళ్లు కట్టించి ఇస్తామని మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. 126 స్థానాలున్న అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్రం

2014లోని సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ 2కి సవరణలు చేస్తున్నట్లు బిల్లులో కేంద్రం స్పష్టం చేసింది. సబ్ సెక్షన్ 2లో అమరావతి ఏపీ రాజధానిగా ఏర్పడిందని కేంద్రం పేర్కొంది. ఏపీ సీఆర్డీఏ చట్టంలోని క్యాపిటల్ ఏరియాలో అమరావతి ఏర్పడుతుందని అధికారులు వివరించారు. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన విషయం తెలిసిందే.

## పోలీస్ వాహనంలో పేలుడు.. నలుగురికి గాయాలు

వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసు వాహనంలో టపాసులు తీసుకెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిందా? లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది: మోదీ

కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. నంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు. సోలార్ విద్యుత్ రంగంలో గుజరాత్ ముందంజలో ఉంటూ వెలుగులు విరజిమ్ముతోందని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో దేశంలోనే గుజరాత్ ముందుందని అన్నారు. 2010లో తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్టీ టెక్నాలజీ ప్రాజెక్టు అయిన సోలార్ పార్క్‌ను ఏర్పాటుకు చొరవ తీసుకున్నానని, అది ఈ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ మూవ్‌మెంట్‌కు ఎంతో దోహదపడిందని గుర్తు చేశారు.

## విద్యుత్ షాక్ కి గురై మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ -కొల్లి హనుమయ్య మృతి.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలం, ముటుకూరు గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సి.పి నాయకుడు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్,కొల్లి హనుమయ్య మంగళవారం ఉదయం విద్యుత్ షాక్ కి గురై మరణించగా,వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, హనుమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి,పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు,మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు, అభిమానులు,బంధువులు, తదితరులు పాల్గొన్నారు.



## అయినవాళ్లు లేని వారికి ఆత్మబంధువులు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు



పెద్దవడుగూరు మండల కేంద్రంలోని చిన్నవడుగూరు దారిలో గల కొత్త రూములలో నివసిస్తున్న మంగళ కంబక్క (86) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతురాలకి కూతురు మాత్రమే ఉండడం చేత అంత్యక్రియలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో ఆమె కూతురు కొడుకు యాడికి గ్రామానికి చెందిన కోత్తకోట రామకృష్ణ యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని అంత్యక్రియలు చేయాలని కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న మే ఐ హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి పెద్దవడుగూరు గ్రామానికి వెళ్లి మృతురాలు కంబక్క అంత్యక్రియలను వారి సంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బంధువులు ఎవరూ లేకపోవడం ఎవరు అంత్యక్రియలు పూర్తి చేస్తారు అని ఆలోచన లేకుండా అన్ని మీరే అయ్యి అంత్యక్రియలు పూర్తి చేసినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని కంబక్క చెల్లెలు కూతురు యాడికి ఫౌండేషన్ వారికి తెలపడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాలు నచ్చి యాడికి గ్రామం కోట వీధికి చెందిన ఆడవల యుగంధర్ కొత్తగా యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ లోకి జాయిన్ కావడం జరిగిందని ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సాయి వరకు నాగరాజు, కావల సుధాకర్ (వెంకటాం పల్లి), టి లక్ష్మీకాంతమ్మ, ఆడవాల యుగంధర్ పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీల డిమాండ్లపై వేటపాలెంలో నిరసన



**వేటపాలెం, మార్చి 31 (క్రైమ్ కౌంటర్):** అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వేటపాలెం ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సుమారు 300 మంది పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు, బాపట్ల జిల్లా అధ్యక్షులు వసంతరావు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వేతనాల పెంపు విషయంలో ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా ఎలిజిబెత్ మాట్లాడుతూ దశలవారీగా పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. పని భారం పెంచుతూ తగిన వేతనాలు ఇవ్వడం లేదని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. గ్రాట్యూటీ గైడ్‌లైన్స్ జారీ చేయాలని, లేనిపక్షంలో మరింత తీవ్ర స్థాయి పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా మే నెల మొత్తం అంగన్వాడీలకు సెలవులు ప్రకటించాలని కూడా వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రమీల అధ్యక్షత వహించగా, బ్యూలా, సుజీవన, పద్మ, లక్ష్మి, ఆదిలక్ష్మి, జ్యోతి, నిర్మల, కోటేశ్వరి, అనిత, విజయలక్ష్మి, సులోచన తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీడీపీఓకు వినతి పత్రం సమర్పించారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్ లోని తాడికొండ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 63లక్షల 75వేల 935రూపాయల చెక్కులను లబ్దిదారులకు,తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు: మంత్రి లోకేశ్

**అమరావతి, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని.. అవసరం కోసం వచ్చే అవకాశవాదులు పార్టీలో కొనసాగుతారనే గ్యారంటీ లేదని ఆయన పేర్కొన్నారు. కష్ట సమయంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఉండాలన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారిని చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ.. నేతలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు.మంగళవారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.. అందుకనుగుణంగా శ్రేణుల్ని సిద్ధం చేయాల్సి ఉందన్నారు. యాక్టీవ్ కావాలంటూ జిల్లా పార్టీ అధ్యక్షులకు స్పష్టం చేశారు.నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహిస్తూ కష్టపడే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారికి మంత్రి లోకేశ్ సూచించారు. పార్టీనే సుప్రీమ్ అనేది ఎమ్మెల్యేలకు సైతం స్పష్టం కావాలన్నారు. రెవెన్యూ విషయాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎంత మాత్రం ఉండకూడదని వివరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలు, పెట్టుబడిదారుల్ని బెదిరించే వ్యవహారాల్లో ఎమ్మెల్యేల పాత్ర ఉంటే పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని కుండబద్దలు కొట్టారు. పార్టీ బీ ఫామ్ ఇస్తేనే వాళ్లు మళ్లీ ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలంటూ సమన్వయకర్తల సమావేశంలో వివరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తీరు పార్టీకి నష్టం చేసేలా ఉంటే ఉపేక్షించేందుకు అధినేత సీఎం చంద్రబాబు సిద్ధంగా లేరని విద్యాశాఖ మంత్రి తెలిపారు. పెండింగ్ నామినేటెడ్ పదవులన్నీ ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉండాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సమన్వయకర్తలు భూమిరెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్ కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు.వినే నాయకుడు ఉండటం మన అదృష్టం: మంత్రి లోకేశ్ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జ్‌లకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుదామన్నారు. వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టమని చెప్పారు. మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్ అని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాయకులను తయారు చేసే కార్ఖానా టీడీపీ అని తెలిపారు. యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలంటూ ఈ సందర్భంగా వారికి మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు.తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చిందని లోకేశ్ చెప్పారు. గ్రామ స్థాయి నాయకుడు బాగా పని చేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాల్సి ఉందన్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని క్లస్టర్ ఇంచార్జ్‌లకు స్పష్టం చేశారు. చంద్రబాబే మన అధినేత అని తెలిపారు. మనందరం కార్యకర్తలమని పేర్కొన్నారు. ఆయనే మన సేనాధిపతి అని.. మనం సైనికులమని.. దీనిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని వారికి మంత్రి లోకేశ్ సూచించారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్(సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు.అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్ వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా ఎండగట్టారు. ఆ జబ్బు నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వైసీపీ అధినేతకు నారా లోకేశ్ సూచించారు.వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి బూత్‌కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించిందని మంత్రి లోకేశ్ వివరించారు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిదని నారా లోకేశ్ ఈ సందర్భంగా చమత్కరించారు. అందుకే పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తున్నామని చెప్పారు. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోందన్నారు. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు కృషే కారణమని.. కలిసికట్టుగా పనిచేయాలంటూ శ్రేణులకు ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.



క్రైమ్ కౌంటర్ గుంటూరు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి




**చీరాల, మార్చి 31 (క్రైమ్ కౌంటర్):** దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం చీరాల అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు ఎస్సీ హక్కులను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు మొదట హిందూ మతస్థులకు మాత్రమే పరిమితమై ఉండగా, తరువాత సిక్కులు (1956), బౌద్ధులు (1990) ఆందోళనల ద్వారా ఆ హక్కులు పొందిన విషయాన్ని గుర్తు చేశారు.

కానీ క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు బిసి (సి) వర్గంగా పరిగణించబడుతున్నారని, ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దళిత క్రైస్తవులకు ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని స్పష్టం చేయడం అన్యాయమని విమర్శించారు.

చింతాడ ఆనంద్ కేసును ఉదాహరణగా ప్రస్తావిస్తూ, కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ సంబంధిత చట్టాల రక్షణ లేకపోవడం సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తోందన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలన్న డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతోందని, కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక త్వరలో రానుందని తెలిపారు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా ఇదే అంశంపై ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.

అగ్రకుల పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించేలా పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కాకుమాను రవి, మేడికొండ మురళి, పత్ర బంగారం, కనపర్తి బజ్జి బాబు, మాదాసు పేతురు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెనాలి ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కార్యాలయంలో తాడికొండ మండలం దామరపల్లి గ్రామానికి చెందిన 6కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లో మంగళవారం చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో తాడికొండ మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నూతనంగా జాయిన్ అయిన కుటుంబాలు..

1.గుండ్లతోటి పెద్దన్న
2.గుండ్లతోటి శాంతిరాజు
3.గుండ్లతోటి వీరయ్య
4.అల్లూరి కొండయ్య
5.మేనిగ వెంకటేశ్వర్లు
6.మేనిగ గోపయ్య . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధిని ప్రజలు పార్టీలోకి రావడం సంతోషమనీ తెలియజేశారు.

# హనుమంతరావు తల్లికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే భాష్యం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** మంగళవారం గుంటూరులో జరిగిన అమరావతికి గ్రామ నాయకులు నూతలపాటి హనుమంతరావు తల్లి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ , భాష్యం హనుమంతరావు , భాష్యం జగదీష్, నాగోతు నాగార్జున, వైకుంఠపురం శ్రీనివాస్, విన్నకోట సాంబశివరావు, అలా వీరబాబు, తదితరులు ఉన్నారు.

# సమాజంలో వివక్షతను ఎదుర్కొంటున్నాము.

## మమ్మల్ని కూడా మనుషులుగా గుర్తించండి- ట్రాన్స్ జెండర్స్.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట-ప్రతినిధి(జియంకె)**-హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ దినోత్సవం నిర్వహణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ మరియు దిశా సూచనల ప్రకారం హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేట లో మంగళవారం అంతర్జాతీయ ట్రాన్స్‌జెండర్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ నేతలైన సౌమ్య,చాందిని తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు.వారి కుటుంబాలు, బంధువులు మరియు సమాజం నుండి ఎదుర్కొనే వివక్ష, అవమానాలను గురించి వివరించారు. ముఖ్యంగా వారి కుటుంబాలు వారి ఆదాయంపై ఆధారపడినప్పటికీ సమాజములో వారిని స్వీకరించడం లేదా గౌరవం ఇవ్వడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ట్రాఫిక్ సి ఐ.సిహెచ్.లోకనాథం ముఖ్య అతిథిగా పాల్గొని సమాజం గౌరవించే విధముగా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ఎదగాలని కోరారు.ఎంతో మంది కమ్యూనిటీ సభ్యులు తమ తీరు మార్చుకొని సమజంలో ఉన్నత వ్యక్తులుగా, సమాజము పై ప్రభావం చూపించే వ్యక్తులుగా ఎదగాలని కోరారు. హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజమన్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ ఈ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈరోజు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల విజయాలను గౌరవించడమే కాకుండా ఈ సంవత్సరం హింస కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించడం కూడా ముఖ్యమని ఆయన అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఇళ్ల పట్టాలు,రేషన్,పెన్షన్ల వంటి పథకాల విషయాలను కూడా ప్రస్తావించారు.అయితే ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు గౌరవంగా జీవించేందుకు సమాజములో వారి పట్ల ఉన్న భావాలను, ప్రవర్తనలను మార్చే అవసరముందని ఆయన ప్రధానంగా తెలిపారు.కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ సభ్యులు పాల్గొని తమకు అండగా ఉన్న హెచ్.ఓ.సి సంస్థకి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుక ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు వేదికగా నిలిచి వారి విజయాలను గుర్తించడానికి మరియు అవగాహన పెంచడానికి అవకాశం ఇచ్చింనట్లు తెలియజేసారు.

# విద్యార్థులకు శక్తి యాప్, సైబర్ భద్రతపై అవగాహన

## చీరాల పట్టణ సి ఐ సుబ్బారావు




**చీరాల, మార్చి 31(క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల వన్ టౌన్ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో శక్తి బృందం సభ్యులు మంగళవారం ఎన్ఆర్ ఆ పిఎం హైస్కూల్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 'శక్తి యాప్' వినియోగంపై వివరాలు తెలియజేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈవ్ టీజింగ్, బాల్య వివాహాల నివారణలో కూడా యాప్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తూ, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాల నేపథ్యంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సమస్యల సందర్భంలో 112, 181, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోక్సో చట్టంపై కూడా వివరాలు అందించగా, శక్తి బృందం కానిస్టేబుల్ సుబ్బారావు ఆత్మరక్షణ పద్ధతులపై డెమో ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై ఎమ్మెల్యే అరవింద బాబు పోరాటం

## -అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం.ఎస్ పి కార్యాలయం లో భైఠయింపు.




**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి(జియంకె)-** నరసరావుపేట లో గత 8 నెలలుగా లీగల్ అడ్వైజర్ పోస్టింగ్ ను పెండింగ్ లో పెట్టిన అధికారుల అలసత్వంపై ఎస్పీ కార్యాలయంలోనే నిరసన తెలిపి ప్రజల తరపున సమస్యలను తీసుకెళ్లడంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు మరోసారి తన దృఢ వైఖరిని చూపించారు.ఎమ్మెల్యేఅరవింద బాబు టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులతో కలిసి మంగళవారం పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి లీగల్ అడ్వైజర్ పోస్టింగ్ విషయంపై ఎస్పీ కృష్ణారావుతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న పోస్టింగ్ పై అధికారుల నిర్లక్ష్యాన్ని ఎమ్మెల్యే గట్టిగా ప్రశ్నించారు.జిల్లా ఇంచార్జి మంత్రి గవర్నమెంట్ చీఫ్ విప్, ఎంపీ వంటి ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధుల సిఫార్సులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు నిర్ణయం తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు న్యాయం అందించాల్సిన కీలక పోస్టును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ విషయంపై స్పందించాల్సిన ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకుండా కార్యాలయం విడిచి వెళ్లి పోవడంతో ఎమ్మెల్యే అక్కడే భీష్మించుకొని ఎస్పి వచ్చేవరకు కార్యాలయంలోనే భైఠా యించారు.ఈ సందర్భంగా ఎస్ పి చర్య ప్రజాప్రతినిధులను అవమానించడమేనని ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం సహించబోమని తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జానీ సైదా, పెద్దకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్,గుంటూరు రేంజ్ ఐజి త్రిపాఠీ హుటాహుటిన ఎస్పి కార్యాలయం కు చేరుకొని చర్చలు జరిపినట్లు సమాచారం.ఈ ఘటనపై స్థానిక ప్రజలు, న్యాయవాదులు ఎమ్మెల్యేకు మద్దతుగా నిలిచి అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చల్లపల్లి పేలుడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని, ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై అంతర్గతంగా పూర్తిస్థాయి విచారణ చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇదిలా ఉ ండగా, చల్లపల్లి పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన పేలుడుపై హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నైపుణ్యం కలిగిన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ

### ఆర్ఆర్ ఫిట్‌నెస్ సెంటర్



**చీరాల, మార్చి 31(క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఆర్ఆర్ ఫిట్‌నెస్ సెంటర్‌ను విజ్ఞాన భారతి జూనియర్ కాలేజ్ ఎదురుగా ప్రారంభించారు. యువత, మహిళలు, పెద్దలందరికీ ఈ ఫిట్‌నెస్ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఈ సెంటర్‌లో జిమ్, కార్డియో విభాగాలకు ప్రత్యేక శిక్షణలు అందించబడుతున్నాయి. శారీరక దృఢత్వం పెంపు, బరువు నియంత్రణ, కొలెస్ట్రాల్ తగ్గింపు లక్ష్యంగా ప్రత్యేక ప్రోగ్రామ్‌లు రూపొందించారు. మహిళల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి, మహిళా ట్రైనర్ల ద్వారానే శిక్షణ అందిస్తున్నారు. నైపుణ్యం కలిగిన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ కొనసాగుతోంది. ఈ కేంద్రంలో కోచ్ షేక్ రహిమాన్ షరీఫ్ మార్గదర్శకత్వంలో ఫిట్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల వారు 91107 38750 నంబర్‌ను సంప్రదించవచ్చు.

## హెల్మెట్ వినియోగంపై వేటపాలెంలో అవగాహన




**వేటపాలెం, మార్చి 31 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం ఎస్సై పి. జనార్ధన్ ఆధ్వర్యంలో మండలంలోని కాలువ సెంటర్, స్ట్రైట్ కట్ జంక్షన్ వద్ద ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘోర అగ్ని ప్రమాదం.. ఐదుగురి మృతి

**గాంధీ నగర్, మార్చి 31:** గుజరాత్‌లోని సూరత్‌లోని ఓ ఇంట్లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో నలుగురు మహిళలు సహా ఓ చిన్నారి చనిపోయారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింబాయత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిథీ ఖాదీ ప్రాంతంలో ఓ ఇంట్లో కుటుంబ సభ్యులు ఫోమ్ షీట్లను ఉపయోగించి చీరలను ప్యాక్ చేస్తున్నారు. ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఆ ఇంట్లో మంటలు చెలరేగాయి. కొద్ది క్షణాల్లోనే మంటలు భారీగా వ్యాపించాయి. దీంతో అందులో ఉన్నవారు బయటకు రాలేకపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూటీమ్, అంబులెన్స్‌లు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నాయి. సహాయక చర్యలు చేపట్టి.. ఇంట్లో అపస్మారకస్థితిలో పడిపోయిన బాధితులను బయటకు తీసుకువచ్చారు. వారిని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. డీసీపీ కనన్ దేశాయ్ మాట్లాడుతూ.. మూడంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఇంట్లో చీరల ప్యాకింగ్ చేస్తుంటారు. ఇవాళ కూడా చీర ప్యాకింగ్ చేస్తుండగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఘటన గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, వైద్య బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. సహాయక చర్యలు ముమ్మరం చేసి.. బాధితులను బయటకు తీసుకువచ్చాము. అప్పటికే వారు అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. దట్టమైన పొగ కారణంగా బాధితులను చేరుకోవడానికి చాలా సమయం పట్టింది.' అని డీసీపీ వివరించారు. 'బాధితులు చీరల ప్యాకింగ్ చేస్తుంటారు. ఇందులో భాగంగానే ప్యాకింగ్ కోసం పెద్ద మొత్తంలో సామాగ్రి తీసుకువచ్చారు. ముందు గదిలో మొత్తం చీరల ప్యాకింగ్ కోసం వినియోగించే ఫోమ్ షీట్లు ఉన్నాయి. స్విచ్ బోర్డు వద్ద కూడా ఈ ఫోమ్ ఉంది. విద్యుత్ స్పార్క్ కారణంగానే మంటలు చెలరేగాయని భావిస్తున్నాం. స్విచ్ బోర్డు వద్ద పెట్టిన ఫోమ్‌లో విద్యుత్ స్పార్క్ పడి మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమిక అంచనా వేస్తున్నాం. ఈ ఫోమ్‌లో రసాయనాలు కూడా ఉండటంతో.. మంటలతో పాటు దట్టమైన పొగ ఇల్లంతా కమ్మేసింది. విషపూరితమైన పొగ కారణంగా బాధితులు ఊపిరాడక చనిపోయారు. ఇంట్లోని పురుషులు పని మీద బయటకు వెళ్లగా.. మహిళలు చీరల ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై మరింత లోతుగా విచారణ చేస్తున్నాం.' అని డీసీపీ తెలిపారు.

కాగా, అగ్ని ప్రమాదంలో చనిపోయారు షెహనాజ్ బేగం అన్సారీ (65), హుసా బేగం అన్సారీ (18), షబీనా అన్సారీ (28), పర్వీన్ అబ్దుల్ అన్సారీ (19), సుభాన్ అలీ అన్సారీ (4)గా గుర్తించినట్లు డీసీపీ తెలిపారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో వెండి పతకం సాధించిన ప్రేమ్ సాగర్‌కు సత్కారం



**చీరాల, మార్చి 31(క్రైమ్ కౌంటర్):** ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో వెండి పతకం సాధించిన ప్రేమ్ సాగర్‌ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ సత్కరించి అభినందనలు తెలిపారు. చీరాల నియోజకవర్గ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు స్వాతి కుమారుడు అయిన ప్రేమ్ సాగర్, చండీగఢ్‌లోని రాయిపూర్‌లో జరిగిన పోటీలలో 88 కేజీల విభాగంలో 270 కేజీలు ఎత్తి ప్రతిభ చాటాడు. ఈ విజయంతో ఫైనల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తొలి పతకం సాధించిన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా నాయకులు ప్రేమ్ సాగర్ ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కోచ్ మాణిక్యాలరావు పర్యవేక్షణలో అతను శిక్షణ పొందుతున్నాడు. ప్రేమ్ సాగర్ తండ్రి దేవరకొండ ప్రవీణ్ కుమార్ బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఉద్యోగం నిర్వహిస్తూ, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో టెక్నికల్ అధికారిగా సేవలు అందిస్తున్నారు

## కృష్ణపాడు గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన ఎస్సై ఆంజనేయులు.!!




**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎస్సై ఆంజనేయులు మరియు కిష్టిపాడు మహిళా పోలీస్ తో పాటు కిస్టిపాడు గ్రామాన్ని మంగళవారం సందర్శించి అక్కడ గ్రామసభ ఏర్పాటు చేసి మహిళలకు శక్తి ఆప్ అదేవిధంగా స్త్రీ రక్ష అనే కార్యక్రమం గురించి అవగాహన కల్పించి మహిళలు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకొని మహిళల సమస్యలపై పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని మహిళా పోలీసుల సేవలను వినియోగం చేసుకోవాలని అదేవిధంగా బాల్యవివాహాలు, గృహ హింస, సైబర్ క్రైమ్స్ గురించి వారికి అవగాహన కల్పించడం అయినది.

## రూ.22లక్షల తో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



**వేటపాలెం, మార్చి 31(క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, కటారివారి పాలెం గ్రామంలో రూ. 22 లక్షలతో 430 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం మంగళ వారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేందర్ నాథ్ పాల్గొని పనులకు శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు చల్లా రెడ్డి పాలెం టీడీపీ నాయకుడు కీర్తి పూర్ణ,మండల టిడిపి సీనియర్ నాయకుడు జిడుగు మస్తాన్‌రావు, పులి వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ రమేష్, జంగిల్ రామారావు, చల్లారెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి వి. సంపత్ కుమార్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, కాపులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు


## చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాలి- అఖిల భారత యువజన, గిరిజన సమాఖ్య.



**క్రైమ్ కౌంటర్ : చిలకలూరిపేట –** చిలకలూరిపేట పట్టణములో ప్రతి సంవత్సరము మాదిరిగానే వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య తరపున మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణానికి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి తరచుగా ఏదో ఒక పనిమీద ప్రజలు వస్తూంటారు. వేసవి తీవ్రత 44 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కావున కళామందిర్ సెంటర్,అడ్డరోడ్డు సెంటర్,విశ్వనాధ్ సెంటర్,యన్.ఆర్.టి. సెంటర్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని తెలిపారు. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వారం వ్యవధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని నాయకులకు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీనునాయక్,అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ కన్వీనర్ బి.రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పూజలు.!!



**పామిడి, మార్చి 31 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** పామిడి, మండలం ఓబులాపురం గ్రామం లో మంగళవారం శ్రీ పెద్దమ్మతల్లి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ చేసి తీర్థ ప్రసాదం అందజేసి ఆకు పూజ కట్టించి ఓం మంత్రాలు పూజలు నిర్వహించినారు.





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం నందు జేపీఎస్ శాస్త్రి గారిని మరియు నలబోతు వెంకటేశ్వర్లు గారి కుటుంబాలను పరామర్శించిన. శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

క్రైం కౌంటర్ ప్రకాశం

బుధవారం 01 ఏప్రిల్ 2026

## నేడు రంగనాయక స్వామి ఆలయానికి ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మార్కాపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు సమాచారం అందుతుంది. రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయాన్ని ఎస్పి సందర్శించనున్నారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే అశోక్ రెడ్డితో కలిసి ఎస్పీ పరిశీలించనున్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లను ఎస్పీ తనిఖీ చేయనున్నారు.....

## బెస్తవారిపేట పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవీంద్రారెడ్డి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ .....మార్కాపురం జిల్లా....** మానవ ప్రాణాలకు ఆక్సిజన్ ఎంతో అవసరమని ఆ ఆక్సిజన్ పచ్చని చెట్ల ద్వారానే వస్తుందని కనుక ప్రతి ఒక్కరు మానవ మనుగడకు చెట్లను పెంచాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ప్రాణాలను నిలబెట్టడానికి ఆక్సిజన్ ఎంతో అవసరమని వారు తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టు నాటితే మన ప్రాంతాలు సుభిక్షంగా ఉంటాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వారు పాల్గొన్నారు....

## ఆర్టిసి కండక్టర్ నిజాయితీ




**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి**,గుడ్లూరుకు చెందిన దేవరకొండ వెంకాయమ్మ తన బ్రాస్లెట్‌ను మాచవరం బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవడానికి వెళ్లింది. బ్యాంకులో పని పూర్తికాకపోవడంతో తిరిగి గుడ్లూరుకు రావడానికి ఏపీ 27 టి జెడ్ 0808 నంబర్ బస్సు ఎక్కింది. ఆ సమయంలో తన గోల్డ్ బ్రాస్లెట్ (సుమారు 2 లక్షలు విలువ) బస్సులో మర్చిపోయి గుడ్లూరులో దిగింది.పోలీస్ స్టేషన్‌లో తెలియజేయగా, అక్కడ ఉన్న డబ్ల్యు పిసి ఉషారాణి, పిసి లక్ష్మణ స్వామి, డ్రైవర్ సురేంద్ర వెంటనే ఎస్‌ఐ వెంకట్రావుకు సమాచారం అందించారు. అనంతరం వారు బస్సు కండక్టర్‌ను సంప్రదించారు.

ఈలోపు బస్సు కండక్టర్ తన సీటులో ఉన్న బ్రాస్లెట్‌ను గుర్తించి, దాన్ని భద్రంగా తన వద్ద ఉంచుకుని వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అనంతరం కండక్టర్ నిజాయితీగా గోల్డ్‌ను గుడ్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, బాధితురాలు దేవరకొండ వెంకాయమ్మకు అప్పగించారు.ఈ సందర్భంగా వెంకాయమ్మ ఆమె కుటుంబ సభ్యులు బస్సు కండక్టర్ చంద్రమోహన్ ను అభినందించి సత్కరించారు.

## టిడిపి లో చేరిన 53 కుటుంబాలు!ఎమ్మెల్యే



**క్రైం కౌంటర్ ప్రతినిధి** ఉలవపాడు ,మండలం లోని బద్దిపూడిలో. తెలుగుదేశం గాలి బలంగా వీస్తోంది. గత ఎన్నికలకు ముందు ఇంటూరి నాగేశ్వరరావును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. ఎమ్మెల్యే కృషి, అభివృద్ధి పాలన చూసి ఈ 20 నెలల్లో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిపోయారు. తాజాగా మరో 53 కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కండువాలను కప్పుకున్నారు. కందుకూరు టిడిపి కార్యాలయంలో మంగళవారం చేరికల కార్యక్రమం జరిగింది. బద్దిపూడి గ్రామానికి చెందిన గూడూరు రాజేంద్రరెడ్డి, తాటిపర్తి కృష్ణారెడ్డి, చిరే వెంకట సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కూనం మాల్యాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి, చేజర్ల శంకరరెడ్డి, గుండాల సింగారెడ్డి, బల్లికూర వెంకటేశ్వర్లు, దద్యాసి మాలకొండయ్య, శ్రీను, అన్నవరపు వెంకటేశ్వర్లు, తన్నీరు రాంబాబు, విష్ణు, తాటితోటి మాలకొండయ్య, చినమాలకొండయ్య, మంచాల కోటేశ్వరరావు, వింజమూరు ఏడుకొండలు, ఉరందూరి శ్రీహరి, నల్లబోతు తిరుపతి, పొట్లూరి రామారావు, ఆచారపు వెంకటేశ్వర్లు, మెండా ఆదెయ్య, దాసరి తిరుపతి సహా మొత్తం 53 కుటుంబాల వారు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కూనం బ్రహ్మానంద రెడ్డి, ఇతర నాయకులు తెల్లబాటి ఆదినారాయణ, గూడూరు రాజేంద్ర రెడ్డి, బండి తిరుపతిరెడ్డి, దమ్ము రవికుమార్, కూనం తాతిరెడ్డి, చేజర్ల సందీప్ రెడ్డి, తాటితోటి శ్రీనివాసులు, తన్నీరు అంకమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రంపై -ఆగ్రహం ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని పోలినేని వారి పాలెం కస్తూరిబాగాంధీ విద్యాలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టల్ రూములు, బాత్రూములు, వంటగది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులను అడిగి, హాస్టల్ లో వసతులను గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాత్రూములలో నీళ్లు నిలిచి ఉండడాన్ని ఆయనచూశారు. అక్కడి నుంచి వచ్చే మురుగునీరు క్లాస్ రూముల పక్కన నిల్వ ఉండడాన్ని గమనించారు. ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు అసౌకర్యంగా ఉంటుందని, ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. హాస్టల్ రూమ్స్ లో పేరుకుపోయిన చెత్తను చూసిన ఆయన మరోసారి ఇలా కనిపిస్తే చర్యలను తీసుకుంటానని గట్టిగా మందలించారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా ఆయన పరిశీలించి, మెనూ తప్పక పాటించాలని సూచించారు. ఆయనవెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, సోమినేని మాల్యాద్రి, పరిటాల శివ తదితరులు ఉన్నారు.

## చల్లపల్లి పేలుడు ఘటనపై విచారణకు మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఆదేశం




**అమరావతి, మార్చి 31 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని మంత్రి ఆదేశించారు.సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో ఎలాంటి భయం అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా ఎస్పీతో మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఫోన్లో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నారు.

## డిగ్రీ ఫలితాలలో శ్రీ వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థుల విజయభేరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బీసీఏ విభాగంలో ప్రథమ స్థానం జి.హెబ్సీబా (92%) ద్వితీయ స్థానం డి.మైతిలి (90%) తృతీయ స్థానం టి. విక్టరీ (85%), బీకాంవిభాగము ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి పి.దీవెన (91%) ద్వితీయ స్థానం వివిఎస్ మహిత (82%) తృతీయ స్థానము పి.గ్రేసీ (80%), బీఎస్సీ విభాగంలో పి.విరీష ప్రథమ స్థానం (90%) ద్వితీయ స్థానం యమున (87%)తృతీయ స్థానం కే.హారిక (85%)లు సాధించారు.ఇలాంటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ,విద్యార్థులనుఈ ఫలితాలకు ప్రోత్సహించిన లెక్చరర్స్ ను బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాలభాస్కర రావు,బి.నరేంద్ర బాబు లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,అకాడమిక్ ఇన్చార్జి డి.శ్రీనివాసులు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీది క్రెడిట్ చోరీ ఆరాటం



**మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏ మంచి పనిచేసినా వైసీపీ క్రెడిట్ చోరీకి ప్రయత్నం చేస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. సోమవారం ఆమె విజయనగరం పర్యటనలో విలేకరులతో మాట్లాడారు. ' శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు నిర్మాణం కూటమి ప్రభుత్వం హయాంలో 70 శాతం పూర్తయింది. రాష్ట్రానికి ఏ ప్రాజెక్టులు వచ్చినా అప్పట్లో వైసీపీ పాలకులకు వాటాలు, కమీషన్లే. ఇందుకు నిదర్శనం భోగాపురం ఎయిర్ పోర్టు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకపోవడంతో ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతున్నాయి. అమరావతిపై కౌన్సిల్‌లో తీర్మానం ఎందుకు చెయ్యలేదని ప్రశ్నిస్తున్నారు. అసలు అమరావతి రాజధానికి వైసీపీ అనుకూలమా? వ్యతిరేకమా? స్పష్టంగా చెప్పాలి' అని డిమాండ్ చేశారు..

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన టీడీపీ క్రియాశీలక సభ్యుడు నల్లబోతుల శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదంలో మరణించడంతో, ఆయన కుటుంబ సభ్యులకు గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును పిడుగురాళ్ల టీడీపీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జమ్మిగన వెంకటేశ్వర్లు, మాలపాటి మల్లయ్య, మునగాల సాంబయ్య, సైదయ్య, రామారావు, బ్రహ్మం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బేస్తవారపేట మరియు కంభం పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ

**పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ... సిబ్బంది పని తీరుపై ఆరా**
**పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి: జిల్లా ఎస్పీ**
**నేరాల నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**
**విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలు తగ్గుముఖం**
**క్రికెట్ బెట్టింగ్ అరికట్టడంపై కట్టుదిట్టమైన చర్యలు జిల్లా ఎస్పీ**



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా ....** పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కంభం మరియు బేస్తవారపేట పోలీస్ స్టేషన్ లను మంగళవారం జిల్లా ఎస్పీ , ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, రికార్డ్స్ మరియు తదితర అంశాలను పరిశీలించారు. కంభం పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.


నేరాలు కట్టడికి గస్తీ ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరిశీచేటట్లు చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల, మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు భద్రతపై జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో శారీరక నేరాలు మరియు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా ప్రతిరోజూ వాహనాలను తనిఖీ చేస్తున్నామని, ముఖ్యంగా బస్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాటి ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్స్, ఎగ్జిట్ డోర్స్, డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, బస్సులో ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గుర్తించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకి తెలియజేసి తగిన చర్యలు తీసుకొని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రయాణికులు డ్రైవర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు,ప్రజలకు సూచించారు.

ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో దర్శి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడిన అరుగురిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు, మరికొందరికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, క్రికెట్‌ను వినోదం కోసమే ఆస్వాదించాలని సూచిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.....

## శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ఆణిముత్యాలు











**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ 3 విడతసెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో శ్రీ గాయత్రి విద్యార్థిని, విద్యార్థులు మార్కులను సాధించారు.. బి సి ఏ( సీ ఎస్సి) విభాగము - యు ఎస్ పిపి సువర్చిని 96.5% తో కాలేజీ ఫస్ట్, బిసి ఏవిభాగము - వల్లపు నాగలక్ష్మి 94% తో కాలేజీ ఫస్ట్, బీకాం కంప్యూటర్ విభాగము - తన్నీరు లక్ష్మీ తిరుపతమ్మ 94% తో కాలేజీ ఫస్ట్, బిఎస్ మ్యాథమెటిక్స్ విభాగము - గువ్వల వరలక్ష్మి 89% కాలేజ్ ఫస్ట్, బిఎస్ జువాలజీ విభాగము - పఠాన్ మహమ్మద్ సుహేల్ 89% తో కాలేజీ ఫస్ట అద్భుత ఫలితాలనుసాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ సి హెచ్ రామకృష్ణ రావు విద్యాసంస్థల డైరెక్టర్ సి హెచ్ భరద్వాజ్ , శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.గీతా శ్రీనివాస రావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలను తెలియ జేశారు.

# చెత్తతరలింపు వాహనాలను పంపిణీ ఎం ఎల్ ఏ ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని శాఖవరం, వలేటివారిపాలెం, పోకూరు పంచాయతీలకు ట్రాక్టర్ ట్రక్కులు, 13 పంచాయతీలకు 14 ఆటోరిక్షాలను ఎమ్మెల్యే ఇంటూరీనాగేశ్వరరావు మంగళవారం అందజేశారు. చెత్తకు బదులుగా చిల్లర సరుకులు అందించే స్వచ్ఛరథాన్నిఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య సిబ్బంది వాహనాలను సక్రమంగా వినియోగిస్తూ ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.స్థానిక రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన ఇకనైనా పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. సక్రమంగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. రెవిన్యూలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు.ప్రజలనుంచి అర్జీలను స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన స్వయంగా ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శంకరరావు, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన రావు, స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవులు, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, సర్పంచ్ సాదు శ్రీలత, గ్రామపార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, గ్రామ పెద్దలు దివి మోహన్ దాస్, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, కాకుమాని హర్ష, తిరుపతయ్య, కొంకా రమేష్, వలేటి మధు, అంజయ్య, ఖాజావలి, నాయబ్ రసూల్, కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, ప్రగడ శ్రీను, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెంజిమన్, చెరువుపల్లి మాల్యాద్రి, వీరయ్య శిఖామణి, అన్ని గ్రామ పార్టీల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్ జీవన్'లో చెల్లింపుల వివాదం!

**తమ బిల్లులు నిలిపేస్తున్నారని చిన్న కాంట్రాక్టర్ల ఆవేదన**
**వ్యవహారంపై ఆరా తీసిన చంద్రబాబు**
**చిన్న వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆదేశం**

**మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇంటింటికీ తాగునీరు అందించే 'జల్ జీవన్ మిషన్' పథకం కింద పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు వ్యవహారం వివాదానికి దారి తీసింది. ఈ పనులు చేపట్టిన వారిలో చిన్నస్థాయి కాంట్రాక్టర్ల నుంచి భారీస్థాయి కాంట్రాక్టర్లు కూడా ఉన్నారు. వీరికి చెల్లించాల్సిన బిల్లులకు సంబంధించి ప్రభుత్వం గత ఏడాది నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.3,638 కోట్లు విడుదల చేసింది. అయితే.. ఈ నిధులలో ముందుగా చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ, క్షేత్రస్థాయిలో పెద్దకాంట్రాక్టర్లకు, కార్పొరేట్ సంస్థలకు భారీ మొత్తంలో చెల్లింపులు చేయడం, చిన్న కాంట్రాక్లర్లకు స్వల్ప మొత్తంలోనే నిధులు విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై చిన్న కాంట్రాక్టర్లతో కూడిన 'నవ్యాంధ్ర కాంట్రాక్టర్ల అసోషియేషన్' నిరసనకు దిగింది. తమ పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ.. విజయవాడ గొల్లపూడిలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద అసోసియేషన్ నాయకులు గత కొన్ని రోజులుగా మౌన దీక్ష చేపట్టారు. బిల్లులు సమర్పించి సంవత్సరాలు దాటిపోతున్నా.. తమకు న్యాయం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి కార్యాలయానికి(సీఎంవో) చేరడంతో చిన్న కాంట్రాక్టర్లకు ఎంత మొత్తం చెల్లించారంటూ సీఎంవో ఆరా తీసింది. దీనిపై ఆర్థిక శాఖ స్పందిస్తూ.. ఆ విషయం పంచాయతీరాజ్‌శాఖ నిర్ణయిస్తుందని వివరణ ఇచ్చింది.

ఆర్‌డబ్ల్యూఎస్ వివక్ష? జల్‌జీవన్ మిషన్ బిల్లుల చెల్లింపులో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు వివక్ష చూపిస్తున్నారని చిన్న కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు అధిక మొత్తంలో చెల్లించి తమకు అరకొర చెల్లింపులు చేస్తున్నారని పేర్కొంటున్నారు.

ఇబ్బందులు రావొద్దు: సీఎం

నిధులు విడుదల చేసి.. బిల్లులు చెల్లించాలని ఆదేశించినా కాంట్రాక్టర్లు నిరసన ఎందుకు చేస్తున్నారని సంబంధిత అధికారులను సీఎం నిలదీశారు. చిన్న కాంట్రాక్టర్లను పక్కన పెట్టి పెద్దవారికి ఎక్కువ మొత్తంలో నిధులు ఎందుకు చెల్లించాల్సి వచ్చిందని నిలదీశారు. ఎక్కడ తేడా జరిగిందనేది ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ వివరణ తీసుకోవాలని ఆదేశించారు. అదేసమయంలో చిన్న కాంట్రాక్టర్లకు ఎట్టిపరిస్థితిలోనూ ఇబ్బందులు రాకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

కాంట్రాక్టర్ల లెక్క ఇదీ.. జల్ జీవన్ మిషన్‌లో భాగస్వామ్యమైన చిన్న కాంట్రాక్టర్లు బిల్లుల చెల్లింపులకు సంబంధించి చెబుతున్న లెక్క ఇదీ..గత ఏడాది ప్రభుత్వం రూ.1,331 కోట్లు విడుదల చేసింది. దీనిలో కార్పొరేట్ సంస్థలకు రూ.932 కోట్లు చెల్లించారు.

# రాష్ట్ర ప్రజల శాశ్వత రాజధానిగా అమరావతి: టీడీపీ ఎంపీలు



**న్యూఢిల్లీ, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. సోమవారం న్యూఢిల్లీలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలు కేటాయిస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట మార్చారని గుర్తు చేశారు.జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకపోయినా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు క్లారిటీ లేదని విమర్శించారు. ఎక్కడ ఏం మాట్లాడతారో వారికే తెలియదని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తుచేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు రైతులకు మాటిచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంటులో ఇప్పటివరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ చెప్పారు.

జగన్‌కు చెంపపెట్టు: ఎంపీ కలిశెట్టిలోక్‌సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు పిలుపునిస్తే రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇలా జరగలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేతకు ఇది చెంపపెట్టు లాంటిదన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటోందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు దార్శనికత(విజన్) అందరికీ తెలుసన్నారు. రాజధాని బిల్లు వెనక్కు వస్తుందని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ కాదు కాదా.. ఎవరొచ్చినా రాజధాని అమరావతిని అడ్డు కోలేరని ధీమాతో చెప్పారు. శాశ్వతంగా అమరావతి చట్టం అవుతుందని పేర్కొన్నారు. రాజధాని కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపీ అప్పలనాయుడు చెప్పారు.

క్రైమ్ కౌంటర్ విజయవాడ

# తుంగభద్ర డ్యామ్ గేట్ల పనులను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఈరోజు(మంగళవారం) పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్టు మంత్రి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తైతే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా తుంగభద్ర గేట్ల బిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినందుకు సీఎంకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు స్ఫూర్తితోనే: మంత్రి పయ్యావుల కేశవ్‌తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

ఇది అద్భుత ఘట్టం: కాలవ శ్రీనివాసులు

తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్ట సాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు.

# వదంతుల కారణంగానే ఇబ్బందులు తలెత్తాయి: మంత్రి నాదెండ్ల

**మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ, వదంతుల కారణంగా ఒకే సారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజీల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు.

ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమర్షియల్ గ్యాస్ వినియోగించే వారు జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు.



కమర్షియల్ గ్యాస్ విషయంలో హోటల్స్, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 17 రోజుల వరకు ఎటువంటి ఇబ్బంది లేనంతగా గ్యాస్, ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. ఎల్.పి.జి, పెట్రోల్, డీజీల్‌పై ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

రోజుకు 2.30 లక్షల నుంచి ఎల్.పి.జి గ్యాస్ పంపిణీ 2.70 లక్షలకు పెరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశమున్న ప్రాంతాలలో.. ఎల్.పి.జి నుంచి పైపుడ్ నాచురల్ గ్యాస్‌కు మారాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులకు ఈ పైపుడ్ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకువస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎన్.జి వైపు మారేలా చేస్తామన్నారు.

సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టండి..

## పార్టీ శ్రేణులకు సీఎం పిలుపు



**అమరావతి, మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు.

తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# కోనసీమ ఇసుక దందాపై సర్కారు సీరియస్

**సమగ్ర విచారణకు సీఎం ఆదేశం .. ఉమ్మడి తనిఖీలు నిర్వహించండి**
**పారదర్శక నివేదిక ఇవ్వాలని గనుల శాఖ ముఖ్యకార్యదర్శికి ఆదేశం**
**ఇసుక నిధిని వినియోగించానని అంగీకరించిన కోనసీమ కలెక్టర్**
**తదుపరి చర్యలకు సర్కారు సమాయత్తం**



**మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కోనసీమలో వైసీపీ మాజీ ఎంపీ చేస్తున్న ఇసుక దందాను సర్కారు తీవ్రంగా పరిగణించింది. సదరు నేతకు లబ్ధిచేకూర్చేలా కీలక అధికారి, ఇద్దరు ప్రజాప్రతినిధులు పనిచేయడాన్ని సీరియస్‌గా తీసుకుంది. 'కోనసీమలో కుమ్మేస్తున్నారు' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై స్పందించింది. కోనసీమలో ఏం జరుగుతోందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. ఇసుక అక్రమ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలని గనుల శాఖను ఆదేశించారు. పారదర్శకమైన నివేదిక ఇవ్వాలని, దాని ఆధారంగా తక్షణ చర్యలు తీసుకుంటామని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు సూచించారు. అక్రమ రీచ్‌లు ఎక్కడెక్కడ నడుస్తున్నాయి? వాటి వెనుక ఉన్నది ఎవరు? ఎంతకాలం నుంచి ఈ దందా సాగుతుందో కనిపెట్టేందుకు ఉమ్మడి తనిఖీలు చేపట్టి అన్ని విషయాలు తేల్చాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, ఇతర అంశాలపై సోమవారం సాయంత్రానికే గనుల శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపించారు. 'ఆంధ్రజ్యోతి' కథనంలోని అంశాలపై సీఎం ఉన్నతాధికారులతో మాట్లాడారని తెలిసింది.

ఉచిత ఇసుక పథకాన్ని అడ్డంపెట్టుకొని వైసీపీ నేతలు ఇసుక దోపిడీ చేయడం ఏమిటి? వారికి అధికారులు వంతపాడటం ఏమిటి? అసలు కోనసీమలో ఏం జరుగుతోంది? 'ఆంధ్రజ్యోతి' కథనంలో పేర్కొన్న అంశాలు, అక్రమ రీచ్‌ల ఏర్పాటుపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వండి" అని ఆదేశించారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి కార్యదర్శి రాజమౌళి.. మీనాతో, గనుల శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఇసుక అక్రమ తవ్వకాలపై నిష్పాక్షిక విచారణ చేసి నివేదిక సమర్పించాలని కోరినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో గనుల శాఖ డైరెక్టరేట్‌కు కోనసీమ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) ప్రతాప్‌ను పిలిపించారు. కోనసీమ జిల్లా పరిధిలో 20 నెలల్లో ఇసుక, మట్టి తవ్వకాలు, రీచ్‌ల ఏర్పాటు, అనధికారిక రీచ్‌ల నిర్వహణ, సీనరేజీ నిధుల వినియోగం వంటి కీలక అంశాలపై ఫైళ్లతో సహా రావాలని ఆదేశించారు. వాటిని గనుల శాఖ డైరెక్టర్ స్వయంగా పరిశీలించారు.

మరో ఖాతాలో సీనరేజీ నిధులు

ఇసుక తవ్వకాల సందర్భంగా ప్రభుత్వానికి సీనరేజీ, ఇతర ఫీజులు వస్తుంటాయి. వాటిని విధిగా గనుల శాఖ హెడ్ ఆఫ్ అకౌంట్‌లో జమ చేయాలి. నేరుగా అవి ప్రభుత్వానికే వెళ్తాయి. అయితే గత కొన్ని నెలలుగా సీనరేజీ ఫీజులను మరో ఖాతాలో జమ చేసినట్లు గనులశాఖ డైరెక్టర్ గుర్తించారు. సీనరేజీ ఫీజును ఇతర అవసరాలకు వినియోగించాలన్నా, ఇతర ఖాతాల్లో జమ చేయాలన్నా ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. కానీ అలాంటిదేమీ లేకుండానే మరో ఖాతాలో జమ చేసి, ఆ నిధులను ఖర్చుపెట్టినట్లుగా గుర్తించారు. ఇదెలా జరిగిందని ఆరా తీస్తుండగానే.. కోనసీమ కలెక్టర్ నుంచి మీనా, చంద్రశేఖర్‌కు నివేదికలు అందాయి. సీనరేజీ ఫీజుల కింద వచ్చిన నిధులను మరో ప్రభుత్వ ఖాతాలో జమ చేసి అందులో కొంతమేర పాలనా పరమైన అత్యవసర అవసరాలకు వినియోగించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారని తెలిసింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడు ఆ నిధులను ఖర్చు చేశామని అందులో ప్రస్తావించినట్లు సమాచారం. అయితే సీఎం సహా ఇతర వీఐపీలు జిల్లా పర్యటనలకు వెళ్లినప్పుడు ఖర్చుచేసేందుకు ప్రత్యేకంగా నిధులు ఉంటాయి. ఇసుక సీనరేజీ నిధిని వినియోగించడానికి వీల్లేదని అధికారులు చెబుతున్నారు.

వెల్లువెత్తిన ఫిర్యాదులు

కోనసీమలో ఇసుక దందాను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చిన తర్వాత సోమవారం ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందాయి. 18 చోట్ల అక్రమ ఇసుక రీచ్‌ల ఏర్పాటు, తవ్వకాలు, రవాణా, నిత్యం లారీల రాకపోకలపై వీడియోలు, ఫొటోలను జతచేసి పర్యావరణాన్ని ఎంతగా గుల్లచేస్తున్నారో తెలిపేలా ఫిర్యాదులు ఇచ్చారు. ఇందులో జిల్లా కీలక ఉన్నతాధికారిపైనే మూడు ఫిర్యాదులు ఉన్నాయి. వైసీపీ నేతతో ఆయనకున్న అనుబంధం, అక్రమ తవ్వకాలకు ఆయన అందిస్తున్న ప్రత్యక్ష, పరోక్ష సహకారాన్ని తెలుపుతూ విచారణ చేయాలని కోరారు.

# హైకోర్టులో మెగా వైద్య శిబిరం ప్రారంభం

**మార్చి 31 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాటూరి మెడికల్ కాలేజీ సహకారంతో ఏపీహెచ్‌సీఏఏ ఆధ్వర్యంలో హైకోర్టులో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రెండు రోజుల ఈ మెగా వైద్య శిబిరాన్ని సోమవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కేవీ రఘువీర్, ప్రధాన కార్యదర్శి సుబోధ్, బార్ కౌన్సిల్ సభ్యుడు కె.చిదంబరం, న్యాయవాది నర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు, పోలీస్, హౌస్ కీపింగ్ సిబ్బంది ఈ శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కాటూరి కళాశాల, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఫణీంద్ర, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.అజయ్ తదితరులు వైద్య సేవలందించారు.

క్రైం కౌంటర్ సినిమా

బుధవారం 01 ఏప్రిల్ 2026



# ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..

టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.కాంతారావు, పద్మనాభం వంటి దిగ్గజాలు కూడా చిత్ర నిర్మాణ రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా నష్టాలను చవిచూశారని మురళీ మోహన్ తెలిపారు. "సినిమా విజయం మన చేతుల్లో ఉండదు, కానీ ఎంత ఖర్చు పెట్టాలి, ఎంతవరకు రిస్క్ తీసుకోవాలి అనేది మనం నిర్ణయించుకోవాలి" అని ఆయన అన్నారు. తమ నిర్మాణ సంస్థకు ఆర్థిక దన్నుగా నిలిచింది తన సోదరుడు కిషోరే అని మురళీ మోహన్ చెప్పారు. ఆడిటింగ్‌లో నిష్ణాతుడైన కిషోర్, ప్రొడక్షన్ బడ్జెట్‌ను కట్టుదిట్టంగా నిర్వహించేవారని, అనవసర ఖర్చులను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేవారు కాదని వివరించారు. సినిమా విడుదల కంటే ముందే సేఫ్ అవ్వడంపై కిషోర్ దృష్టి సారించేవారని, దీనివల్ల తమకు నష్టాలు రాలేదని పేర్కొన్నారు.మహానటి సావిత్రితో తన పని అనుభవాలను పంచుకుంటూ, దాసరి నారాయణరావు దర్శకత్వం వహించిన "భారతంలో ఒక అమ్మాయి" చిత్రంలో ఆమె తన తల్లి పాత్రలో నటించారని గుర్తుచేసుకున్నారు. ఒక సన్నివేశంలో సావిత్రి ఇచ్చిన అద్భుతమైన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె నటనలోని గొప్పదనాన్ని తాను ప్రత్యక్షంగా చూశానని వివరించారు. ఆమె తన కాళ్ళకు దండం పెట్టించుకున్న విషయాన్ని పంచుకుంటూ, "మహానటి మహానటియే" అని ప్రశంసించారు. సావిత్రి తన చివరి రోజుల్లో వ్యక్తిగత ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, సెట్‌కు వస్తే తన అద్భుతమైన నటనతో అందరినీ ఆశ్చర్యపరిచేవారని అన్నారు.



# ఉదయాన్నే ఈ టిఫిన్ తింటే ఆరోగ్యానికి తిరుగుండదు



గోధుమ రవ్వ తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవును.. మనం నిత్యం తీసుకునే ఆహారంలో గోధుమ రవ్వ ఉప్మా కూడా ఒకటి. చాలా మందికి గోధుమ రవ్వతో చేసే ఉప్మా అంటే ఇష్టం. అయితే, దీనితో కేవలం రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య లాభాలున్నాయి. ఈ గోధుమ రవ్వతో చేసే ఆహారం డయాబెటిక్స్, రక్తపోటు, గుండె జబ్బులు వంటి ఏ సమస్య ఉన్నవారైనా తీసుకోవచ్చు. దీనికి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు. అంతేకాకుండా, గోధుమ రవ్వ వల్ల బరువు కూడా తగ్గవచ్చు. ఇందులో ముఖ్యమైన ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక ఉత్తమ ఎంపిక.

గోధుమ రవ్వ ఉప్మాను కాయగూరలు అన్నీ వేసి చేస్తారు.. కాబట్టి ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. బరువు తగ్గాలనుకునే వారు గోధుమ రవ్వ ఉప్మాను మంచిగా.. తినవచ్చు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావం కలుగుతుంది. దీంతో ఇతర అల్పాహారాలు, అనవసరమైన పదార్థాలు తినకుండా ఉండవచ్చు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు.

గోధుమ రవ్వలో పుష్కలంగా ప్రోటీన్లు ఉంటాయి. అలాగే, గోధుమ రవ్వతో తయారు చేసే ఆహార పదార్థాలు ఏవైనా సంతోషంగా తీసుకోవచ్చు. ఇలా కొవ్వు పదార్థాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు.

గోధుమ రవ్వ నెమ్మదిగా జీర్ణమవుతుంది కాబట్టి త్వరగా ఆకలి అనిపించదు. దీంతో ఇతర పదార్థాలు కూడా తినలేము. అయితే, కొంతమందికి గోధుమ రవ్వతో జీర్ణ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలాంటి వారు దీనిని దూరంగా ఉండటమే మంచిది. గోధుమ రవ్వలో ఫైబర్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీర్ణవ్యవస్థ సజావుగా జరగడానికి ఇది సహాయపడుతుంది. అలాగే, శరీరంలో అన్ని భాగాల విధులు సరిగ్గా నిర్వహించడానికి ఇది ఉపయోగపడుతుంది.

మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. డయాబెటిక్స్ ఉన్నవారు గోధుమ రవ్వను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలలో ఎలాంటి మార్పులు రావు. ఆహారాన్ని చక్కెరగా మార్చకుండా గోధుమ రవ్వ చేస్తుంది కాబట్టి ఎలాంటి డౌట్స్ లేకుండా దీనిని తీసుకోవచ్చు. గోధుమ రవ్వతో అనేక వంటకాలను చేసుకోవచ్చు.. మామూలుగా ఉప్మా వండుకోవచ్చు.. లేదా కిచిడీ మాదిరిగా.. కూరగాయలు కలిపి చేసుకోవచ్చు..

# మహిళల ఆరోగ్యానికి ఇవి శ్రీరామ రక్ష.. రోజూ తీసుకుంటే ఊహించని అద్భుతాలు



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు రెట్టింపు బాధ్యతలను మోస్తున్నారు. అటు ఆఫీసు పని, ఇటు ఇంటి బాధ్యతలను చక్కబెట్టే క్రమంలో తమ సొంత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. ఫలితంగా చిన్న వయసులోనే తీవ్రమైన అలసట, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయి. అయితే వీటన్నింటికీ మన పురాతన ఆయుర్వేదంలో అద్భుతమైన పరిష్కారాలు ఉన్నాయని ప్రముఖ హెల్త్ కోచ్ డింపుల్ జాంగ్డా సూచిస్తున్నారు. ప్రతి మహిళ తన ఆహారంలో భాగం చేసుకోవాల్సిన మూడు ముఖ్యమైన మూలికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

అశ్వగంధ

అశ్వగంధను కేవలం పురుషులకే పరిమితమైన మూలికగా చాలామంది భావిస్తారు. కానీ ఇది మహిళలకు ఒక సంజీవని లాంటిది. దీనిని అడాప్టోజెన్ అని పిలుస్తారు. ఇది శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను తగ్గించి, నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది. థైరాయిడ్ గ్రంధి పనితీరును మెరుగుపరచడంలో, శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మార్కెట్లో లభించే అశ్వగంధ పొడిని గోరువెచ్చని పాలలో కలుపుకుని లేదా హర్బల్ టీ రూపంలో తీసుకోవచ్చు.

శతావరి (ఆస్పరాగస్): స్త్రీలకు అసలైన నేస్తం

ఆయుర్వేదంలో శతావరికి ఉన్న ప్రత్యేకతే వేరు. వంద రోగాలను నయం చేసే శక్తి దీని సొంతం. పీసీఓఎస్, సంతానలేమి, క్రమరహిత రుతుస్రావం వంటి సమస్యలతో బాధపడే మహిళలకు శతావరి అద్భుతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. మీరు గర్భం దాల్చాలని ప్లాన్ చేస్తున్నా లేదా మెనోపాజ్‌లో ఉన్నా, శతావరి హార్మోన్లను అదుపులో ఉంచుతుంది. బాలింతలలో పాల ఉత్పత్తిని పెంచడానికి కూడా ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని పాలు లేదా తేనెతో కలిపి రోజుకు ఒకసారి తీసుకోవడం శ్రేయస్కరం.

తులసి: మానసిక ఉల్లాసానికి మారుపేరు

ప్రతి ఇంట్లో ఉండే తులసి కేవలం పూజకే కాదు, ఔషధ గుణాల గని కూడా. తులసి శరీరంలో సెరోటోనిన్ విడుదలకు దోహదపడుతుంది. ఇది ఆందోళన, నిరాశను దూరం చేసి మనసును ఉల్లాసంగా ఉంచుతుంది.ఇది శరీరంలోని జీర్ణ అగ్నిని ప్రేరేపించి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల బరువు తగ్గాలనుకునే వారికి, నీరసంగా ఉండేవారికి మంచి ఫలితం ఉంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 3-4 ఆకులను నమలడం లేదా తులసి టీ తాగడం వల్ల ఊపిరితిత్తులు, జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటాయి.

ముఖ్య గమనిక: నిపుణుల సూచన

ఆయుర్వేద మూలికలు సహజమైనవే అయినప్పటికీ, ప్రతి ఒక్కరి శరీర తత్వం వేరుగా ఉంటుంది. కాబట్టి వీటిని మీ దినచర్యలో భాగం చేసుకునే ముందు ఒకసారి ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ముఖ్యంగా గర్భిణీలు, ఇతర మందులు వాడుతున్న వారు సరైన మోతాదు కోసం నిపుణుల సలహా తీసుకోవాలి.

ఆరోగ్యం అనేది బాధ్యత మాత్రమే కాదు, అది ఒక పెట్టుబడి. మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టినప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మూడు మూలికలను సరైన పద్ధతిలో వాడి సహజసిద్ధమైన ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోండి.

# ముల్లన్‌పూర్‌లో ఢీ కొట్టనున్న టీ20లకు పనికిరానోళ్లు..

ఐపీఎల్‌లో నాలుగో మ్యాచ్ మంగళవారం పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనుంది. ముల్లన్‌పూర్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌ల కెప్టెన్సీ అందరి దృష్టిని ఆకర్షించనుంది. గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగే ఈ మ్యాచ్ కేవలం రెండు జట్ల మధ్య పోరు మాత్రమే కాదు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తరచుగా పక్కనపెడుతోన్న ఇద్దరు భారత బ్యాట్స్‌మెన్‌ల మధ్య పోరాటం కూడా.

సంజు సామ్సన్‌కు అవకాశం కల్పించేందుకు, భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను టీ20 ప్రపంచ కప్ జట్టు నుంచి తొలగించారు. భారత్ రికార్డు స్థాయిలో మూడో టీ20 ప్రపంచ కప్ గెలిచినప్పటికీ, ఈ ఐపీఎల్ సీజన్ గిల్‌కు కీలకమైనదిగా పరిగణిస్తున్నారు.

2023 నుంచి ఐపీఎల్‌లో గిల్ కంటే విరాట్ కోహ్లీ మాత్రమే ఎక్కువ పరుగులు చేశాడు. కానీ, ఇప్పుడు ప్రశ్న కేవలం చేసిన పరుగుల గురించే కాదు, స్ట్రైక్ రేట్ గురించి కూడా. గిల్ కెరీర్ టీ20 స్ట్రైక్ రేట్ సుమారు 138గా ఉంది. అయితే గత సీజన్‌లో 155కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి అతను పర్వాలేదనిపించాడు.

గుజరాత్ టైటాన్స్ 2022లో తమ తొలి సీజన్‌లోనే టైటిల్ గెలుచుకుని, అప్పటి నుంచి నిలకడగా రాణిస్తోంది. గత సంవత్సరం, ఈ జట్టు మూడవ స్థానంలో నిలిచింది. కానీ ఎలిమినేటర్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. గుజరాత్ జట్టుకు మరోసారి గిల్, సాయి సుదర్శన్‌ల ఓపెనింగ్ జోడీయే అతిపెద్ద బలంగా నిలవనుంది. గత సీజన్‌లో సాయి సుదర్శన్ 759 పరుగులు చేసి జట్టు తరపున అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.

మరోవైపు, పంజాబ్ కింగ్స్ విషయానికి వస్తే , మరోసారి చాలా వరకు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పైనే ఆధారపడి ఉంటుంది. శ్రేయస్ ఐపీఎల్‌లో అత్యంత నమ్మకమైన కెప్టెన్‌లలో ఒకడిగా నిలిచాడు. మూడు వేర్వేరు జట్లను ఫైనల్స్‌కు నడిపించాడు. అతను 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు, 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు, గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు నాయకత్వం వహించాడు.

గత సీజన్‌లో శ్రేయస్ 604 పరుగులు చేసి, 175కు పైగా స్ట్రైక్ రేట్‌తో టాప్ 10 రన్-స్కోరర్లలో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. అయినప్పటికీ, అతనికి ఆసియా కప్, టీ20 ప్రపంచ కప్‌లలో చోటు దక్కలేదు.

గత సీజన్‌లో ఫైనల్‌కు చేరినప్పటికీ, న్యూ చండీగఢ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించిన పంజాబ్, ఈసారి తమ సొంతగడ్డ రికార్డును మెరుగుపరుచుకోవాలని చూస్తోంది.




స్క్వాడ్‌లు:

గుజరాత్ టైటాన్స్: సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), జోస్ బట్లర్(కీపర్), గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, ఎం షారుఖ్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, రషీద్ ఖాన్, కగిసో రబడ, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జాసెన్ హోల్డర్, ల్యూక్ వుడ్, వాషింగ్టన్ సుందర్, టామ్ బాంటన్, కుల్వంత్ కేజ్రోలియా, అనుజ్ రావత్, మానవ్ సుతార్, కుమార్ కుషాగ్రా, అర్షద్ ఖాన్, గుర్నూర్ బ్రార్, నిశాంత్ సింధు, అశోక్ శర్మ.

పంజాబ్ కింగ్స్: ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, సూర్యాంశ్ షెడ్జ్, బెన్ ద్వార్షుయిస్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైషక్, లాకీ ఫెర్గూసెన్, విష్ణు వినోద్, ప్రవీణ్ దుబే, బార్లెట్, యశ్ ఠాకూర్, నెహాల్ వధేరా, హర్‌ప్రీత్ బ్రార్, కూపర్ కొన్నోలీ, మిచెల్ ఓవెన్, హర్నూర్ సింగ్, ముషీర్ ఖాన్, పైలా అవినాష్, విశాల్ నిషాద్.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In